## ఘనంగా సన్మాన కార్యక్రమం



**తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చి 9**
శ్రీరంగపూర్ మండల నూతనంగా భాధ్యతలు స్వీకరించిన వరలక్ష్మి ని నాగరాల గ్రామం తరుపున సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు ఆర్. నరేందర్ రెడ్డి, నాగరాల సర్పంచ్ గుంటీ మహాదేవ్, ఉప సర్పంచ్ సి. కురుమయ్య, వార్డ్ మెంబర్ నరేష్ శెట్టి, మాజీ ఉప సర్పంచ్ శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పెబ్బేరు జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులుగా గుండ్రాతి నరసింహ గౌడ్

### పూర్తిస్థాయి ప్రధాన ఉపాధ్యాయు నిగా బాధ్యతలు స్వీకరణ



**తొలి సమయం పెబ్బేరు మార్చి 9**
పెబ్బేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులుగా పాఠశాలలో పనిచేస్తున్న జి నరసింహా గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉన్న జిహెచ్ఎం విష్ణువర్ధన్ రావు డిప్యూటేషన్ పై అమరచింత జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ పాఠశాలకు వెళ్లారు. దీంతో ఖాళీగాఉన్నప్రధానోపాధ్యాయ పోస్టును అదే పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్న జి నరసింహా గౌడ్ కు బాధ్యతలు తీసుకోవాలని విద్యాశాఖ జిల్లా అధికారులు ఉత్తర్వులు ఇవ్వడంతో సోమవారం బాధ్యతలు తీసుకున్నట్లు నరసింహ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## లక్ష రూపాయల ఎల్ఓసి అందజేతవార్డు సభ్యుడికి అండగా నిలిచిన సర్పంచ్




**తొలిసమయం, కొత్తగూడెం, మార్చి 09 :**
అనారోగ్యంతో బాధపడుతున్న రేగళ్ళపాడు (పెదతండా) పంచాయతీ 8వ వార్డు సభ్యుడు గొగ్గిల సుధీర్ కు సర్పంచ్ లావుడియా పూర్ణచందర్ రావు సీఎం రిలీఫ్ ఫండ్ కింద లక్ష రూపాయల ఎల్ఓసి ని మంజూరు చేయించి అందజేశారు. అనారోగ్యానికి గురైన సుధీర్ శస్త్రచికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిన వెంటనే స్పందించిన సర్పంచ్ పూర్ణ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూర్ణ మాట్లాడుతు రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎల్ఓసి ద్వారా ఈ సహాయం అందించామని తెలిపారు. అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలవడం తన బాధ్యత అన్నారు. వార్డు మెంబెర్ సుధీర్ కుటుంబ సభ్యులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజ్మీర మోహన్, ధరావత్ హోలియా, యువనాయకులు నూనావత్ అశోక్, సోమన్న, బానోతు అనిల్, బానోత్ రాజేష్, భూక్యా సాగర్, జాటోతు చిన్ని తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నూతన తహసీల్దార్‌కు సన్మానం



**తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చి 9**
శ్రీరంగాపూర్ బిసి పొలిటికల్ జెఎసి మండల అధ్యక్షుడు ధర్మేందర్ సాగర్ గ్రామ అధ్యక్షుడు సోప్పరి రమేష్ మండల ప్రధాన కార్యదర్శి ఆస్కాని రమేష్ మండల నెంబర్ ప్రవీణ్ గౌడ్ కురుమూర్తి యం.లోకేష్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏ వెంకట ప్రసాద్ ప్రొఫెసర్‌గా పదోన్నతి



**తొలి సమయం పెబ్బేరు మార్చి 9**
పెబ్బేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డాక్టర్ ఏ వెంకట ప్రసాద్ సార్‌కి ప్రొఫెసర్‌గా పదోన్నతి లభించిన సం దర్భంగా కళాశాల అధ్యాపకులు సిబ్బంది మరియు విద్యార్థులు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు గ్రామ పాలన అధికారి శ్రీనివాసులు కూడా పాల్గొనడం జరిగినది.